మహిళల సమస్యలు పరిష్కరించాలి

- మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ జానకి

సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ జానకి

మహబూ బ్‌నగర్, ఫిబ్రవరి 4 : భరోసా కేంద్రం ద్వారా మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి ఎస్పీ జానకి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మొన్నప్ప గుట్టలోని భరోసా, షీటీం కేంద్రాన్ని ఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భరోసా కేంద్రంలో మహిళల సమస్యలపై సమీక్షించారు. బాధి తులకు అందిస్తున్న సలహాలు, మానసిక సహాయం, చట్టపరమైన మార్గదర్శకాలను మరింత మెరుగుపర చడానికి సూచనలు చేశారు. షీటీమ్ సిబ్బందితో ఎస్పీ మాట్లాడుతూ మహిళలపై జరు గుతున్న వేధింపులను నివారించడానికి షీటీమ్‌లు చేప డుతున్న చర్యలను విశ్లే షించారు. సమాజంలో మహిళల భద్రతను పెంపొందించడానికి షీటీమ్‌ల పని తీరును మరింత సమర్థవంతంగా చేయ డానికి మార్గదర్శకాలు ఇచ్చారు. బాధితులకు తక్షణ సహాయం అందించడానికి నేరాలను నివారించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, భరోసా ఇన్‌చార్జి మహిళ ఎస్సై సుజాత, భరోసా సిబ్బంది, షీటీమ్, కళాబృందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధిపై అవగాహన కల్పించాలి

- కలెక్టర్ విజయేందిర బోయి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూ బ్‌నగర్, ఫిబ్రవరి 4 : క్షయవ్యాధి పరీక్షల సంఖ్యను పెంచాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆమె మాట్లాడుతూ టీబీ రోగులకు చేయూతనివ్వడం, టీబీపై అవగాహన కల్పిం చడం, 100 రోజుల (నిక్షయ్ శిబిరం) టీబీను ముందుగా గుర్తించుటకు అవసరమైన ఎక్స్‌రేలను పెంచాలని, వీలైనంత ఎక్కవ మందికి పరీక్షలు చేసేలా చర్యలు తీసు కోవాలన్నారు. సమా వేశంలో జిల్లా వైద్య ఆరో గ్య అధికారి కృష్ణ, జిల్లా ఇమ్యూ నైజేషన్ అధికారి పద్మ, డాక్టర్ భాస్కర్ నాయక్, డబ్ల్యూహెచ్‌వో బ్లెస్సీ, పీఎండీటీ కోఆర్డినేటర్ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల నిర్మాణానికి స్థల పరిశీలన

దేవరకద్ర, ఫిబ్రవరి 4 : నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి మంగళవారం తాసీల్దార్ కృష్ణయ్య స్థలాన్ని పరిశీలించారు. మండలంలోని బల్సుపల్లి గ్రామ శివారులో ఉన్న సర్వే నెంబర్ 90లోని ప్రభుత్వ భూమి స్థలాన్ని, అదేవి ధుగా దేవరకద్ర పట్టణ సమీపంలోని కొత్త చెరువు వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని పరి శీలించి నివేదికను జిల్లా ఉన్నత అధికారులకు పంపిస్తామన్నారు. తాసీల్దార్ వెంట ఆర్‌వై శరత్ నాయక్, రఘు వీరవర్మ, అర్జునచారి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి..

భట్టుపల్లిలో స్థలాన్ని పరిశీలిస్తున్న తాసీల్దార్ రెహమాన్

భూత్పూర్, ఫిబ్రవరి 4 : మండలంలోని భట్టుపల్లిలో తాసీల్దార్ రెహమాన్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ భట్టుపల్లి గ్రామాన్ని సంక్షేమ పథకాల అమలుకు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలం ఉంటే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేం దుకు పరి శీలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ గీత, ఆర్ఐ వెంకటేశ్, పంచాయతీ కార్యదర్శి రజిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

విజయాలు స్ఫూర్తిని అందిస్తాయి

నారాయణపేట, ఫిబ్రవరి 4 : క్రీడాకారుల విజయాలు పోలీస్ శాఖలో స్ఫూర్తిని పెంపొందిస్తాయని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. కరీంనగర్ జిల్లాలో జనవరి 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు మూడో తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2025లో అదనపు ఎస్పీ రియా జ్ఞుల్ హక్ పాల్గొని లాన్ టెన్నిస్ సింగిల్స్‌లో గోల్డ్ మెడల్, డబుల్స్‌లో బ్రౌన్ మెడల్, టీమ్ ఈవెంట్‌లో బ్రౌన్ మెడల్ సాధించారు. అదేవిధంగా జిల్లా నుంచి మహిళా కానిస్టేబుల్ సంధ్యారాణి లాంగ్ జంప్‌లో పాల్గొని బ్రౌన్ మెడల్ సాధించింది. మంగళవారం అదనపు ఎస్పీ పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేశ్‌గౌతమ్‌ను మర్యాద పూర్వకంగా కలవగా ఆయనకు మెడల్స్ ప్రదానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కానిస్టేబుల్ సంధ్యారాణిని అభినందించారు.

పీహెచ్‌సీలో ప్రసవాల సంఖ్య పెంచాలి

- డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి

మాగనూరు : క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తున్న డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి

మాగనూరు, ఫిబ్రవరి 4 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచాలని నారాయ ణపేట జిల్లా వైద్యాధికారి సౌభాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాగ నూరు, కృష్ణ మండలాల ఏఎన్‌ఎంలు ఆశ వర్కర్లకు నోటి క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ సర్వే గర్భాశయ సంబంధిత క్యాన్సర్ల గురించి ఎలా గుర్తించాలో అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. అలాగే సోమవారం కృష్ణ మండలం గుడిబల్లూరు గ్రామానికి చెం దిన తాయమ్మ మూడో కాన్పు మాగనూర్ ప్రభుత్వ ద వాఖానలోనే ప్రసవం జరిగితే కృష్ణ మండల 108 సిబ్బంది 108 అంబులెన్స్ వాహనంలోనే ప్రసవించినట్లు తప్పుడు వార్త సృష్టించి వివిధ పత్రికలకు పంపిం చడం సరైంది కాదని, ఇంకోసారి అలా జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కా ర్య క్రమంలో మండల వైద్యాధికారి అప్రోచ్ పాషా, డాక్టర్లు, సూపర్‌వైజర్, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు ఉన్నారు.

పోషకాహారంతో క్యాన్సర్‌ను తగ్గించుకోవచ్చు

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 4 : పండ్లు, కూరగాయలు తదితర పోషకా హారం తీసుకోవడంతో క్యాన్సర్ ముప్పును తగ్గిం చుకోవచ్చని డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా పట్టణంలోని పాలియేటివ్ కేర్‌లో క్యాన్సర్ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ రకాలను ముందుగా గుర్తించడం ద్వారా విజయవంతంగా చికిత్స అందించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీడీ కోఆర్డినేటర్ వసంత, డీఈఎంవో శ్రీనివాసులు, పాలి యేటివ్ కేర్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి మహిళకు రక్షణ చట్టం

- జిల్లా న్యాయ సేవాధికర సంస్థ ఇందిర

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి ఇందిర

మహబూ బ్‌నగర్, ఫిబ్రవరి 4 : మహిళలు పనిచేసే ప్రతి కార్యాలయాల్లో వారిపై లైంగిక వేధిం పుల నుంచి రక్షణ కల్పించే చట్టం ఉందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఇందిర తెలిపారు. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ మేరకు ఉత్తర్వుల ప్రకారం జిల్లా జడ్జి పాపిరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మహబూబ్‌నగర్ అర్బన్ రెవెన్యూ కార్యాలయంలో పనిచేయు ప్రదేశంలో లైంగిక వేధింపుల గురించి న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో తాసీల్దార్ ఘన్సీరామ్, డిప్యూటీ తాసీల్దార్ దేవేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

నిందితుడికి పదేళ్ల జైలుశిక్ష

నారాయణపేట, ఫిబ్రవరి 4 : వరకట్న వేధిం పులతో భార్య మృతికి కార ణమైన భర్తకి పదేళ్ల కారాగార శిక్ష, రూ.25వేల జరిమానా విధిస్తూ మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్‌రఫీ తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని సింగారం గ్రామానికి చెందిన భవానిని(21) 2022 మే నెలలో కర్నాటక రాష్ట్రం యాద్గీర్ జిల్లాకు చెందిన మహేశ్‌కుమార్‌కు ఇచ్చి వివాహం చేశారు. కొన్ని నెలలుగా బాగా ఉన్న మహేశ్‌కుమార్ ఆయన తల్లిదండ్రులు పార్వతమ్మ, నారాయణ కోడలు భవానిని అదనపు కట్నం కోసం శారీరకంగా, మానసికంగా వేధిం చారు. వేధింపులు తట్టుకో లేక భవాని తన స్వగ్రామం సింగారానికి వచ్చింది. పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టినా లాభం లేకుండా పోయింది. ఈ క్రమంలో 2023 మే 31వ తేదీన భవాని భర్త, అత్తమామలు సింగారం గ్రామానికి వచ్చి అదనపు కట్నం ఇవ్వాలని, లేకపోతే చని పోవాలని బెదిరించారు. దీంతో భవాని అదే రోజు రాత్రి అందరూ నిద్ర పో యాక చీరతో ఉరేసు కొని చని పోయింది. ఈ ఘటనకు సంబంధించి మృతురాలి అన్న భర తకుమార్ పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై సురేశ్‌కుమార్ కేసు నమోదు చేసుకోగా అప్పటి డీఎస్పీ సత్యనారాయణ విచారణ చేసి కోర్టులో చార్జీషీట్ దాఖలు చేశాడు. ప్రస్తుత డీఎస్పీ లింగయ్య ఉత్తర్వుల మేరకు సీఐ శివకుమార్, ఎస్సై వెంక టేశ్వర్లు, కోర్టు లైజెనింగ్ అధికారి కృష్ణయ్య గౌడ్ కోర్టు డ్యూటీ అధికారులు విజయ్ కుమార్, మీర్జాబేగ్‌లు మంగళవారం కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా నేరం నిరూపణ అయినం దున ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ నిందితుడికి 10 ఏళ్ల కారాగార శిక్ష, రూ.25వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడడంలో కృషి చేసిన అధికారులను ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అభినందించారు. త్వరలో వారికి రివార్డు ఇవ్వడం జరు గుతుందన్నారు.

ఆటో బోల్తా : ఇద్దరికి గాయాలు

మూసాపేట(అడ్డాకుల), ఫిబ్రవరి 4 : ఆటో బోల్తా పడి ఇద్దరికి గాయా లైన ఘటన మంగళవారం జరి గింది. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని బలీదుపల్లి గ్రామానికి మాజీ సర్పంచ్ పద్మ భర్త నర్సింహ, అదే గ్రామానికి చెందిన మొగిలయ్య ఆటోలో బలీదుపల్లి నుంచి అడ్డాకులకు వస్తుండగా జాతీయ రహదారి ఎస్ఎస్‌వీ పరిశ్రమ వద్దకు రాగానే ఆటో అదుపుతప్పి బోల్తాప డినట్లు తెలిపారు. దీంతో ఆటోలో ఉన్న ఇద్దరికి గాయల య్యాయి. వారిని వనపర్తి జిల్లా దవాఖానకు తరలించారు.

కారు ప్రమాదంలో..

మూసాపేట(అ డ్డాకుల), ఫిబ్రవరి 4 : కారును ట్రక్కు ఢీకొట్టిన ఘటనలో ముగ్గురికి గాయా లైయ్యాయి. ఎస్సై శ్రీనివాసులు కథనం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంత పుర్‌కు చెందిన కృష్ణమూర్తి, రాంమూర్తి కుటుంబ సభ్యుల తోపాటు కలిసి మంగళవారం అనంత పుర్ నుంచి హైదరా బాద్‌కు కారులో బయలుదేరారు. మార్గ మధ్యలో అడ్డాకుల జాతీయ రహదారి స్నేహ చికెన్ సెం టర్ వద్ద కారును వెనకవైపు నుంచి వస్తున్న హర్యాన ట్రక్కు ఢీ కొట్టింది. దీంతో కారులో ఉన్న రాంమూర్తి, కృష్ణమూర్తిలతోపాటు మరో మహిళకు గాయా లైనట్లు తెలిపారు. ఈ విషయంపై కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

మహిళపై లైంగికదాడి

నవాబ్‌పేట, ఫిబ్రవరి 4 : మండలంలోని కిషన్‌గూడ గ్రామపంచాయతీ మదిర గుబ్బడిగుచ్చతండాకు చెందిన 35 సంవత్సరాల గిరిజన మహిళపై అదే తండాకు చెందిన శంకర్‌నాయక్ లైంగికదాడి చేసినందుకు గానూ కేసు నమోదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలిలా మేరకు గుబ్బడిగుచ్చతం డాకు చెందిన మహిళ గత సోమవారం తన వ్యవసాయ పొలానికి వెళ్లి తిరిగి తండాకు వస్తుండగా.. మార్గమధ్యలో శంకర్‌నాయక్ అడ్డగించి బలవంతంగా పొదల్లోకి లాక్కెళ్లి అత్యాచారం చేశాడు. ఈ ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

కరాటేతో బాలికలకు ఆత్మరక్షణ

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మహ్మదాబాద్, ఫిబ్రవరి 4 : కరాటే బాలికలకు ఆత్మరక్షణ కల్పిస్తుందని కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీబాయి అన్నారు. ఫిబ్రవరి 2వ తేదీన జడ్చర్లలో జరిగిన 21వ నేషనల్ లెవల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో కస్తూర్బా పాఠశాల విద్యార్థులు పాల్గొని జిల్లాలోనే ఉత్తమ ప్రతిభ కనబర్చి మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో చురుగ్గా పాల్గొని రాణించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శాంతి, మా జీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి, మాజీ కోఆప్షన్ మెంబర్ రహీం, మాజీ సర్పంచ్ రాంలా ల్, అంబేద్కర్ అవార్డు గ్రహీత పవన్‌కుమార్, కరాటే శిక్షకుడు సతీశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లెక్కలన్నీ తప్పులే

ప్రభుత్వానికి వ్యతికంగా నినాదాలు చేస్తున్న నాయకులు

జడ్చర్ల, ఫిబ్రవరి 4 : జనాభా గణనలో కాంగ్రెస్ చెబుతున్న లెక్కలన్నీ తప్పుడు లెక్కలేనని బీసీ జాగృతి శిలం మండలాధ్యక్షుడు నిరంజన్, మండల ప్రధాన కార్యదర్శి నర్సింహులు అన్నారు. మంగళవారం స్థానిక మండల వనరుల కేంద్రం ఆవరణలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా బీసీల జనాభా లెక్కలను తగ్గించి చూపుతూ ఓసీల జనాభాలో కల్పిత లెక్కలను 15 శాతానికి పైగా చూపుతున్నారన్నారు. రెండో ఓబీసీ కమిషన్ మండల చైర్మన్ బిందేశ్వరి ప్రసాద్ 1980లో దేశవ్యాప్తంగా 52 శాతానికి పైగా బీసీ జనాభా ఉందని గణాంకాలతో సహా అప్పట్లో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలోనే స్పష్టం చేశారన్నారు. గత తెలంగాణ ప్రభుత్వం ఒకరోజు నిర్వహించిన సకల జనుల సర్వేలో బీసీల జనాభా 54 శాతానికి పైగా ఉందని ప్రక టించడం బహిరంగ మేనన్నారు. తర్వాతి కాలంలో మరో 17 కులాలను కేసీఆర్ ప్రభుత్వం బీసీల జాబితాలో చేర్చిందని పేర్కొన్నారు. మైనార్టీ ముస్లింలను కుల గణనలో కలుపకుం డానే బీసీల జనాభా 60 శాతం ఉందని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 22 లక్షల మంది బీసీలను జనాభాలో తగ్గించి చూపడం దురదృష్టమని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజ ర్వేషన్లు ఇవ్వకుండా సీఎం రేవంత్‌రెడ్డి బీసీలను రాజకీయంగా అణగదొక్కేందుకు కుట్రచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సురభి విజయకుమార్, నాయకులు భీమ్‌రాజ్, గోపాల్, శివరా ములు, వెం కటేశ్, చెన్నయ్య, శివశంకర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

కరాటే క్రీడాకారులకు సన్మానం

కరాటే విద్యార్థులను సన్మానిస్తున్న డీఎస్పీ రవికుమార్

మహబూ బ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 4 : జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో ఆర్కే స్పోర్ట్ కరాటేడూ మార్షల్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వ హించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలో జిల్లా క్రీడాకారులు కటా కేటగిరిలో చాంపియన్‌షిప్ సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం డీఎస్పీ వెంకటేశ్వర్లు కరాటే విద్యార్థులను అభినందించి సన్మానించారు. జాతీయస్థాయిలో విజయం సాధించేలా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అకాడమీ ఫౌడర్ రవికుమార్, విజయ్‌కుమార్ ఉన్నారు.

హోంగార్డ్‌ని ప్రశంసించిన డీఐజీ

మహబూ బ్‌గర్, ఫిబ్రవరి 4: జోగుళాంబ జోన్ పరిధిలో ఉత్తమ విధులు నిర్వహించిన హోంగార్డ్ నర్సిం హులు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించినట్లు జోన్ 7 జోగుళాంబ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని డీఐజీ ఆయన చాంబర్‌లో మాట్లాడుతూ హోమ్‌గార్డుల సేవలు పోలీసు విభాగంలో ఎంతో కీలక మైనవన్నారు. నిబద్ధతతో విధులు నిర్వహించే హోమ్‌గార్డులను ప్రోత్స హిం చడం మా బాధ్యత పేర్కొన్నారు.

సాఫ్ట్‌బాల్ ఉమ్మడిజిల్లా ఎంపికలు

మహబూ బ్‌గర్ అర్బన్, ఫిబ్రవరి 4 : జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో ఈనెల 6న మధ్యాహ్నం 3 గంటలకు ఉమ్మడి జిల్లా సీనియర్స్ సాఫ్ట్ బాల్ జ ట్టుకు ఎంపికలు నిర్వ హిస్తున్నట్లు సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సభ్యులు నాగరాజ్, రాఘవేందర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 8 నుంచి 11వ తేదీ వరకు వరంగల్ జిల్లాలో జరిగే అంతర్ జిల్లాల సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొం టారని పేర్కొన్నారు. వివరాలకు 9959016610 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన అవసరం

నారాయణపేటటౌన్, ఫిబ్రవరి 4 : ఎయిడ్స్ వ్యాధిపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సభ్యురాలు భవాని అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై అవగా హన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ఐవీ సోకకుండా నివారణ ఒక్కటే మార్గమన్నారు. హెచ్ఐవీ సోకిన తర్వాత నయం చేయడం సాధ్యం కాదన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన జీవన విధానం పాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మెర్సీ వసంత, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ కృష్ణారెడ్డి, ఎన్ఎ స్ఎస్ ప్రోగ్రాం అధికారులు నిర్మల దేవి, సేఫిక్ హైమద్, సంగీత పాల్గొన్నారు.

విద్యార్థులచే పచ్చని చెట్లు నరికివేత

గొడ్డలితో చెట్టును నరుకుతున్న విద్యార్థి

నవా బ్‌పేట, ఫిబ్రవరి 4 : మండలంలోని జంగమయ్యపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యా యుడు మంగళవారం పాఠశాల ఆవరణలో ఏపుగా పెరి గిన పచ్చని చెట్లను విద్యార్థులచే నరికి వేయించిన ఘట న పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. వివరాల్లోకి వెళ్తే.. జంగమయ్యపల్లి పాఠశాల ఆవర ణలో ఐదు సంవత్సరాల కిందట హరితహారం కార్యక్రమంలో భాగంగా అ ప్పట్లో మొక్కలు నాటారు. అవి ప్రస్తుతం ఏపుగా పెరిగాయి. ఈ చెట్లు పాఠశాలకు అడ్డుగా ఉన్నాయనే కార ణంతో ఉ పాధ్యాయులు విద్యార్థులకు గొడ్డలి పట్టిం చి నరికి వేయించారు. ఎంతో శ్రమించి పాఠశాల ఆవరణలో ఉన్న చెట్లు ఇలా నరకవద్దు.. కదా అని అక్కడున్న మహిళ ఉపాధ్యా యురాలు ప్రశ్నిస్తే.. పాఠశాలకు అడ్డుగా ఉన్నాయని అందుకే తొలగిస్తున్నామని తె లిపారు. ఈ విషయమై పాఠశాల హెచ్ఎం అశో క్‌ను వివరణ కోరగా.. మూడు రోజుల కిందట కాంప్లెక్స్ హెచ్‌ఎంల సమావేశంలో జీహెచ్ఎం సెల్వాచారి చెట్లు పాఠశాలకు అడ్డంగా ఉన్నాయని తొల గించాలని ఆదేశిం చడంతోనే తీయాల్సి వచ్చిందని వివరించారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

- ఎంఈవో మురళీకృష్ణ

కేజీబీవీలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), ఫిబ్రవరి 4 : 10వ తరగతి విద్యార్థులు ప్రణా ళి బద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈవో మురళీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం చింతకుంట మండలంలోని కేజీబీవీ పాఠశాలను ఆయన సందర్శించారు. ముందుగా విద్యార్థులతో మాట్లాడుతూ వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంగా ఏకాగ్రతతో చదివి ప్రశాంతంగా జవాబులు రాసి మంచి ఫలి తాలు సాధించాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రజకుల విద్యుత్ బకాయిలు చెల్లించాలి

మహబూ బ్‌గర్ అర్బన్, ఫిబ్రవరి 4 : రజక కులవృత్తికి కేటాయించిన విద్యుత్ బకా యిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని రజక రాష్ట్ర అధ్యక్షుడు గోపి, జాతీయ కన్వీనర్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళా భవనంలో ఏర్పాటు చేసిన రజక వృత్తిదారుల సమా వేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రజకులకు కేటాయించిన విద్యుత్ బకాయిలు రూ.150కోట్లు చెల్లించక పోవడంతో విద్యుత్ అధికారులు ఇస్త్రీ డబ్బాల కరెంట్ కట్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభ ప్రతిపాదికన రజకులకు సీట్లు కేటా యించాలని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు, పట్ట ణాధ్యక్షుడు బాలకృష్ణ, శివన్న, నాగన్న, చంద్ర మౌళి నాగరాజు పాల్గొన్నారు.

పాఠశాల ఎదుట శివస్వాములు ఆందోళన

జడ్చర్ల, ఫిబ్రవరి 4 : శివమాల ధరించిన ఓ విద్యార్థిని ఉపాధ్యాయుడు కొట్టాడాన్ని నిరసిస్తూ శివస్వా ములు పాఠశాల ఎదుట ఆందోళన చేపట్టిన ఘటన మంగళవారం జరిగింది. పట్టణంలోని లక్ష్మీనగర్ కాలనీలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న ఓ విద్యార్థి శివమాల ధరించి పాఠశాలకు వచ్చాడు. ఈ క్రమంలో సదరు విద్యార్థి హోంవర్క్ చేయ లేదని ఓ ఉపాధ్యాయుడు కొట్టాడు. శివ దీక్షలో ఉన్న వి ద్యార్థిని కొట్టొద్దు అని విద్యార్థులు చెప్పిన ఉపాధ్యా యు డు విద్యార్థి పై మరోసారి చేయి చేసుకున్నాడు. పాఠశాల వదిలిన తర్వాత విద్యార్థి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు విష యాన్ని చెప్పారు.

దీంతో విద్యార్థి తల్లిదండ్రులతో పాటు శివ భక్తులు పాఠశాల వద్దకెళ్లి ఆందోళన చేప ట్టారు. కొద్ది సేపటి తర్వాత ఉపాధ్యాయుడు క్షమాపణ చెప్పటంతో శివ భక్తులు ఆందోళనను విర మించారు.

బాల్య స్నేహితుడి కుటుంబానికి చేయూత

నవా బ్‌పేట, ఫిబ్రవరి 4 : మండలంలోని గురుకుంట గ్రామానికి చెందిన చెన్నయ్య కుటుం బానికి తన బాల్య స్నే హితులు చేయూతనందించారు. గురుకుంటకు చెందిన చెన్నయ్య గత నెల 23వ తేదీన అనా రోగ్యంతో మృతి చెందారు. కాగా యన్మన్‌గండ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1991–92 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన చెన్నయ్య స్నేహి తులు అతడి కుటుంబాన్ని ఆదుకోవాలనే లక్ష్యంతో రూ.34వేలు పోగు చేసి మంగళవారం మృతుడి భార్య నిర్మలమ్మకు అంద జేశారు. కార్యక్రమంలో బాల్య స్నేహి తులు రవీందర్‌రెడ్డి, సత్యం, రాఘవేందర్‌గౌడ్, యాదయ్య, రాజేశ్వర్‌రెడ్డి, భాస్కర్, ఆనంద్, జమీల్, అజ్మత్, నర్సింహులు, ప్రేమ్‌రాజ్, కృష్ణయ్య, వెంకటయ్య, కృష్ణయ్య గౌడ్‌పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

ఊట్కూర్, ఫిబ్రవరి 4 : మండల కేంద్రంలోని శ్రీరాంనగర్ ఊర లక్ష్మమ్మ గ్రామ దేవత ఆలయంలో సోమవారం అర్ధరాత్రి చోరీ జరి గింది. ఆలయ కమిటీ కథనం మేరకు ఆలయ పూజారి భీమప్ప రోజు మాదిరిగా మంగళవారం అమ్మవారికి పూజలు నిర్వహించేందుకు గుడికి వెళ్లాడు. గర్భగుడికి వేసిన తాళం ధ్వంసం కావడంతో లోపల అమ్మ వారి వెండి ఆభర ణాలు, ఇత్తడి సామగ్రిని దోపిడీ దొంగలు ఎత్తు కెళ్లినట్లు గుర్తించాడు. చోరీకి పాల్పడిన విషయమై ఆలయ కమిటీ సభ్యులు భరత్, రఘువీర్ ఎస్సై కృష్ణంరా జుకు కలిసి వినతిపత్రం అంద జేశారు.

లీకేజీలకు మరమ్మతులు

జడ్చర్ల, ఫిబ్రవరి 4 : జడ్చర్ల పాతబ జారు సమీపంలోని మిషన్ భగీరథ పైపుల లీకేజీలకు మరమ్మతులు చేపట్టారు. కొద్ది రోజులుగా మిషన్ భగీరథ పైపులు లీకవుతుండడంతో నీరంతా వృథా అవుతున్న విషయం తెలిసిందే. నీరంతా రోడ్డుపై ప్రవహిస్తూ ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు పడుతుండడంతో స్పందించిన మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత మిషన్ భగీరథ ఏఈతో మాట్లాడి పైపులకు మరమ్మతులు చేశారు.

అవగాహన కల్పిస్తున్న షీటీం సిబ్బంది

విద్యార్థులకు అవగాహన

దామర గిద్ద, ఫిబ్రవరి 4 : మండలంలోని కానుకుర్తి పాఠశాల విద్యార్థులకు షీటీం ఆధ్వర్యంలో గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, క్రమశిక్షణ, టైం మేనేజ్‌మెంట్, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా షీటీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య మాట్లాడుతూ విద్యార్థినులు చదువుపై మాత్రమే దృష్టి సారించి, బాగా చదువుకోవాలని, చిన్న తనంచే ఒక లక్ష్యం పెట్టుకొని దానిని సన్మార్గం సాధిం చుకోవాలని అవగాహన కల్పించారు. ఆడ పిల్లలను ఎవరైనా వేధిస్తే 8712670398 ఫోన్ నెంబర్‌కు, 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి తెలుపాలన్నారు. కార్యక్రమంలో షీటీం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కరపత్రం విడుదల

మక్తల్, ఫిబ్రవరి 4 : ప్రత్యామ్నాయ ప్రజా సంస్కృతిని ఎత్తి చూపెడుతూ దేశంలో నాస్తిక ఉద్యమానికి పునాదులు వేయడం తోపాటు సాహిత్య సంస్కృతిక రంగాల్లో విశేష కృషిని అందిస్తున్న జాతీయ నాస్తిక మేళాను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం అంబేద్కర్ చౌరస్తాలో భారత నాస్తిక సమాజం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోలప్ప కరపత్రాలను విడుదల చేశారు. ఈనెల 8, 9వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా మంగళగిరిలో జరిగే 33వ జాతీయ నాస్తిక మేళాకు ప్రజలు అధిక సంఖ్యలో విజయవంతం చేయాలని పిలు పునిచ్చారు. కార్యక్రమంలో భారత రాష్ట్రీయ సమాజం రాష్ట్ర కమిటీ సభ్యులు, అంబేద్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PM సూర్యఘర్
★ 78000/- రూ॥ల సబ్సిడీ, 360 యూనిట్లు నెలకు ఫ్రీ, SBI లోన్ సౌకర్యం కలదు. మిగతా వివరాలకు సం॥ప్ర॥ NEW PLANER POWER SOLUSIONS, Newtown, Mahabubnagar. Cell:8686166354, 7842520780.
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748